ముమ్మరంగా వనమహోత్సవం

- జాజిరెడ్డిగూడెం మండలంలో 89వేల మొక్కలు నాటడం పూర్తి
- మరో 12వేలు నాటేందుకు చర్యలు

అర్వపల్లి : గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ విడతలో మొక్కలు నాటే కార్యక్రమం గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతోంది. అయితే ఈసారి మొక్కలు నాటడాన్ని వనమహోత్సవ కార్యక్రమంగా చేపడుతున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ విడతలో 1,01,000 మొక్కలను నాటాలని మండల అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో భాగంగా మండలంలోని 17నర్సరీలలో పెంచిన పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలను గ్రామగ్రామాన పంపిణీ చేశారు. అయితే ఎస్సారెస్పీ కాలువలు, రోడ్లవెంట మొక్కలను ఎక్కువగా నాటారు. అలాగే ఇంటింటికీ కూడా మొక్కల పంపిణీ చేపడుతున్నారు.



కాసర్లపహాడ్‌లో మొక్కలు నాటుతున్న కూలీలు

జాజిరెడ్డిగూడెం మండలంలో..

వనమహోత్సవంలో భాగంగా జాజిరెడ్డిగూడెం మండలంలో 89వేల మొక్కలను నాటారు. ఎస్సారెస్పీ కాలువలు, రోడ్ల వెంట నాటించడంతోపాటు గ్రామాల్లో ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఈ మొక్కలను ఇళ్ల ఎదుట పరిసరాల్లో నాటుతున్నారు. అలాగే ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, ఖాళీగా ఉన్న ప్రదేశాలు, రోడ్ల వెంట కూడా ఉపాధిహామీ పథకం కూలీలచే నాటిస్తున్నారు. మండలంలో ఇంకా 12వేల మొక్కలు నాటించాల్సి ఉంది. నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

89వేల మొక్కలు నాటాం

జాజిరెడ్డిగూడెం మండలంలోని 17గ్రామపంచాయతీల లో వనమహోత్సవం సందర్భంగా ఇప్పటివరకు 89వేల మొక్కలను నాటడం జరిగింది. ఈసారి ఎస్సారెస్పీ కాలువలు, రోడ్లు, గుట్టల వెంట ఎక్కువగా మొక్కలు నాటించాం. అలాగే అన్ని కార్యాలయాల్లో మొక్కలు నాటించే పనులు చేపట్టాము.



– చిలుక ఉపేందర్, ఉపాధిహామీ పథకం ఏపీఓ

నాటిన మొక్కలను సంరక్షించాలి

వనమహోత్సవం కార్యక్రమం సందర్భంగా మండల వ్యాప్తంగా ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో నాటిన మొక్కలను సంరక్షించాలి. మొక్కల ఎదుగుదలకు ప్రజలు సహకారం అందించాలి. గ్రామాల్లో పచ్చదనం పెంచడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.



– డి.సందీప్‌కుమార్, ఎంపీడీఓ

క్లుప్తంగా

బొకేలు, శాలువాలు వద్దు

సూర్యాపేట : తనను కలిసేందుకు వస్తున్నవారంతా బొకేల బదులు నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్ ఇస్తే చాలా సంతోషిస్తానని మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పుష్ప గుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలు తీసుకురావద్దని కోరారు. ఇకపై తనను కలిసేందుకు వచ్చేవారు ఏమీ తీసుకురాకపోతే చాలా సంతోషిస్తానని పేర్కొన్నారు. లేదంటే విద్యార్థులకు ఉపయోగపడే నోట్ బుక్స్, డిక్షనరీలు, లైబ్రరీ బుక్స్ తీసుకొని రావాలని కోరారు.

వైభవంగా రుద్రాభిషేకం



రుద్రాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

చివ్వెంల : ఉండ్రుగొండ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఆషాఢ మాసం అమవాస్య రోజు సందర్భంగా ఆదివారం స్వామి వారికి వైభవంగా రుద్రాభిషేకం నిర్వహించారు. వేదపండితులు బ్రహ్మశ్రీ మనోహరశర్మ మంత్రోచ్ఛరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం క్రిష్ణకుమార్, బండకవి క్రిష్ణమోహన్, మిట్టకోల మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట : పట్టణ కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా వెన్న రాంచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పాలవరపు నర్సింహా రావు, కోశాధికారిగా చల్లా విశ్వనాథం, అసోసియేట్ గౌరవ అధ్యక్షుడిగా వెంపటి రమేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వెంపటి పురుషోత్తం, దాంగె సుభాష్‌లు వ్యవహరించారు.

నేడు చివరి గడువు

అర్వపల్లి : రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి సోమవారం చివరి గడువని తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం ఆదివారం తెలిపారు. గడువు ముగుస్తుండటంతో ఆదివారం సెలవు అయినప్పటికీ రైతుల నుంచి రైతుబీమా దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటి వరకు తన క్లస్టర్ పరిధిలో 410 రైతుబీమా దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు ఉయ్యాల ప్రకాష్, శ్రీను పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు సన్మానం



కౌన్సిలర్‌ను సన్మానిస్తున్న మహిళలు

సూర్యాపేట : పట్టణంలోని 1వ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుడకుడలోని పీఎస్‌ఆర్ కుటుంబ సభ్యులు కొల్లు వెంకట్‌రెడ్డి, దొనకొండ రమేష్, రేసు రాములు, పర్వతాలు, విమలకుమారి, వల్లపు రజిత, మాతంగి శైలజ, సావిత్ర, అనిత, జ్యోతి, రమలు కౌన్సిలర్ పద్మను ఘనంగా సన్మానించారు.

క్రీడాకారులకు అండగా ప్రభుత్వం

- మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి



క్రీడాకారులను అభినందిస్తున్న ఆర్డీఆర్

సూర్యాపేట : క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో చదరంగం క్రీడాకారులకు ఆయన అభినందనలు తెలిపారు. సూర్యాపేటలో అంతర్జాతీయ, జాతీయ చెస్ క్రీడాకారులను తయారు చేసిన కోచ్ అనిల్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అన్రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్ ది వరల్డ్ 2023 టైటిల్ గెలుచుకున్న రాడికల్ చెస్ అకాడమీ క్రీడాకారిని దివ్యభవానికి అభినందనలు తెలిపారు. బుద్ధ బెస్ట్ హంగేరీలో జరిగే ఒలింపియాడ్ 2024లో బహుమతులు అందుకోనున్న బాలికకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రమ్యశ్రీ, కప్పల ఇందిరాను అభినందించారు. ఈ క్రీడాకారులు మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. అభినందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు దామిడి రమేష్ రెడ్డి, నల్ల సురేష్ రెడ్డి, మల్లేశ్వరరావు, కోచ్ అనిల్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 132/33కేవీ తుంగతుర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని 33కేవీ వెలుగుపల్లి ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. 33/11కేవీ వెలుగుపల్లి, అన్నారం సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

మోదీ, మంద కృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం హర్షణీయమని బీజేపీ సీనియర్ నాయకురాలు బైరెడ్డి లక్ష్మమ్మ అన్నారు. ఆదివారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామంలో బీజేపీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు నెమ్మాది నరేష్, మామిడి శ్రవణ్, తకెళ్లపల్లి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, మామిడి సైదులు, కొండేటి గోపి, బీంపంగి నాగరాజు, సైదులు, చిన్ని, ప్రశాంత్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వర్‌రావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు హెల్త్‌కార్డులను తెచ్చుకోవాలని సూచించారు.

స్నేహితుల జ్ఞాపకార్థం అన్నదానం, ఆర్థికసాయం

భానుపురి : మరణించిన స్నేహితుడి జ్ఞాపకార్థం తోటి స్నేహితులు అన్నదానం చేయడం అభినందనీయమని సూర్యాపేట పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితుడి జ్ఞాపకార్థం ఆదివారం స్థానిక హెడ్ పోస్టాఫీసు ఎదుట ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన వీర్లపాటి వెంకటేశ్వర్లు మృతి చెందడంతో ఆయన జ్ఞాపకార్థం స్నేహితులంతా కలిసి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ రహీం, చంద్రశేకర్, అయుబ్‌ఖాన్, సోమన్న, మురళి, రాజేందర్, వేణు, కొక్కు సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన నిమ్మల యాగయ్య ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 2000–2001 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు యాగయ్య కుటుంబానికి చేయూత అందించేందుకు ముందుకు వచ్చారు. బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. స్నేహితుల దినోత్సవం రోజు తమ స్నేహితుని కుటుంబానికి అండగా నిలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి స్నేహితులు వాక గోవర్ధన్, బొల్లం సైదులు, కుంభం నాగరాజు, చింతల వీరయ్య, నలమాద వీరేష్, బూడిద యోగి, పగిడిమర్రి విజయ్‌కుమార్, శ్రీమన్నారాయణ, కొమ్ము విజయ్, పోలెబోయిన లింగయ్య, బింగి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



భానుపురి : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కొప్పుల వేణారెడ్డి, తదితరులు



అర్వపల్లి : రూ.25 వేల ఆర్థికసాయం అందజేస్తున్న మృతుడి స్నేహితులు

యానాల మల్లారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం



భానుపురి : సూర్యాపేటలో మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..



నాగారంబంగ్లాలో..



నూతనకల్‌లో..

భానుపురి : సమాజంలో అంతరాలు లేని నూతన వ్యవస్థ కోసం, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసిన యానాల మల్లారెడ్డి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతుకూలీ సంఘం వ్యవస్థాపకుడు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు యానాల మల్లారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పార్టీ టౌన్ నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, భీంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతుకూలీ సంఘం వ్యవస్థాపకుడు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు యానాల మల్లారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ కోరారు. ఆదివారం యానాల మల్లారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అరుణోదయ డివిజన్ అధ్యక్షుడు తడకమళ్ల సంజీవ, న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ సభ్యుడు పోలెబోయిన పెదలింగయ్య, గ్రామ కార్యదర్శి వడకాల బయ్యన్న, పోలెబోయిన మధుకర్, గోపయ్య, అవిలమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతు కూలీ సంఘం వ్యవస్థాపకుడు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు యానాల మల్లారెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. ఆదివారం మల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా నాగారంబంగ్లా ఆవాసం విజయ్‌నగర్ కాలనీలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, సంజీవ, యానాల సుధాకర్‌రెడ్డి, సంపేట కృష్ణమూర్తి, తుక్కాని లింగారెడ్డి, కాసం వీరయ్య, నాతి ఉప్పలయ్య, వేముల గణేష్, సమ్మద్, కొండ సాగర్, ఏనుగుల మల్లేష్, ఆవుల గంగయ్య, ఏర్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవోద్యమ నాయకుడు యానాల మల్లారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు అన్నారు. మల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం శ్రీను, ముండ్ల మల్లయ్య, పాపయ్య, సైదులు, యలమకంటి సత్తెయ్య, పులుసు మహేష్, ఉప్పునూతల అంజయ్య, మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారితే శాసన సభ్యత్వం రద్దు కావాలి



మాట్లాడుతున్న న్యాయవాది ఎల్.భద్రయ్య

సూర్యాపేటటౌన్ : పార్లమెంట్ సభ్యులకు, శాసన సభ్యులకు తమను గెలిపించిన పార్టీకి రాజీనామా సమర్పించే స్వేచ్ఛ ఉండాల్సిందే కానీ.. రాజీనామా చేస్తే శాసన సభ్యత్వం రద్దు కావాల్సిందేనని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్, న్యాయవాది ఎల్.భద్రయ్య అన్నారు. ఆదివారం డీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన చర్చా ఘోష్టిలో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని కొన్ని పార్టీలు ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టంపై నిర్ణయాధికారం స్పీకర్‌కు కాకుండా న్యాయవ్యవస్థకు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రేపాక లింగయ్య, సభ్యులు కె.యోగానంద్, జి. ఆనంద్ భాస్కర్, షేక్ ఉమర్, అబ్దుల్ కరీం, నారబోయిన వెంకట్ యాదవ్, చామకూరి నర్సయ్య, నాగేందర్ నాయక్, పేరం దేవేందర్, యనగందుల వెంకటనారాయణ, ఎండీ ఫసల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూర్ (ఎస్) : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



సూర్యాపేట టౌన్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : మద్దిరాల మండలం గుమ్మడివెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు పబ్బతి వెంకటేశ్వర్లు, బి.హనుమంతరావు, కె. సత్తయ్య, ఆర్.శ్రీధర్ రెడ్డి, ఎం.ప్రకాష్, రామచంద్రయ్య, వెంకన్న, అంజయ్య, కిరణ్, పూర్వ విద్యార్థులు కోట దామోదర్, బొలిశెట్టి శ్రీకాంత్, రుద్ర శ్రీనివాస్, గుణగంటి శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని కోటపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993–94 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం నెమ్మికల్లులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ఎల్ఎన్ రాజు, లతీఫ్, బి.లక్ష్మీనరసింహాచారి, కె.సతిరెడ్డి, ఎ.శ్రీనివాస్, పి.క్రిష్ణయ్య, పూర్వవిద్యార్థులు గుయ్యని ప్రసాద్, ఎన్.సైదులు, వై.కృష్ణమూర్తి, ఎ.సైదిరెడ్డి, పి.మల్లారెడ్డి, ఎ.నర్సిరెడ్డి, పరశురాములు, నిర్మల, సరిత, వెంకటరమణ, ఉపేంద్ర, పుష్పలత, మల్లీశ్వరి, తప్సి అంజయ్య, రవీంద్రాచారి, లింగారెడ్డి, మధుసూదన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పలువురి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేశగాని లక్ష్మణ్‌బాబుగౌడ్, దుబ్బగూడెం గ్రామానికి చెందిన సంకరమద్ది నారాయణమ్మ, మణెమ్మ, ఎదుళ్ల వెంకట్‌రెడ్డి, నారాయణ వీరమ్మలు ఇటీవల మృతి చెందారు. ఆదివారం మృతుల కుటుంబాలను మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన నారాయణ రాఘవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా అతడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ ఎంపీపీ మండలి జ్యోతిపిచ్చయ్య, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, లింగారెడ్డి, నర్సిరెడ్డి, గోపాల్, ఉమారెడ్డి, ప్రవీణ్, సందీప్, సీతారాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మట్టారెడ్డి కుటుంబానికి పరామర్శ

అనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు బైరెడ్డి మట్టారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మామిడి వెంకన్న, బిట్టు నాగేశ్వర్‌రావు, ఒంటెద్దు రాఘవరెడ్డి, కట్ల నాగార్జున, చిట్టెపు నారాయణరెడ్డి, జినకల నాగార్జున, మైబెల్లి పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు బుర్రి సురేష్‌రెడ్డి తండ్రి బుర్రి బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా నాగారంబంగ్లా బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కన్నెబోయిన మల్లేష్, యూత్ నాయకులు ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దోమల బాలమల్లు, కన్నెబోయిన కుమార్, శ్రావణ్, పలువురు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

కరపత్రాల ఆవిష్కరణ

తిరుమలగిరి : ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించే సామాజిక చైతన్య దీక్షలకు మాలలు తరలిరావాలని మాల మహానాడు మున్సిపాలిటీ అధ్యక్షుడు గంట లక్ష్మణ్ కోరారు. ఆదివారం ఎక్స్ రోడ్డులో దీక్షల కరపత్రాలను ఆవిష్కరించారు. అంబేడ్కర్ విగ్రహం ఎదుట నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు తిరుమలగిరి మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు గంట సందీప్, గంట యాకూబ్, కాటమల్ల మాణిక్యరావు, గంట సాలమన్, సోమన్న, పెరుమల్ల జాన్సన్, నవీన్, గడ్డి దిలీప్, మహేష్, సుధాకర్, చిరంజీవి, రమేష్, ప్రకాష్, ప్రేమ్ పాల్గొన్నారు.

రూ.2.50లక్షల ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందిస్తున్న యోగానందచారి

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన మర్యాద వీరయ్య అనారోగ్యానికి గురి కాగా వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ఆదివారం వీరయ్య కుటుంబీకులకు అర్వపల్లిలో అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, బొరోజు ఉపేందర్, అమీనుద్దీన్, లింగయ్య, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దరఖాస్తు చేసుకోవాలి

ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్ శ్రీదండు మైసమ్మ ఆలయ రేనివేషన్ కమిటీ సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆలయ కమిటీ ఈఓ. కుశలయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం నుంచి 20 రోజుల వరకు నల్లగొండ అసిస్టెంట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

న్యాయవాది పద్మనాభరెడ్డికి నివాళి

చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ న్యాయవాది పద్మనాభరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాతి సవీందర్ కుమార్, తలమళ్ల హస్సెన్, ధరావతు వీరేష్‌నాయక్, గూడూరి శ్రీనివాస్, బొమ్మగాని శ్రీనివాస్, తోగొట్టి మురళి పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా భానుతేజ

నాగారం : మండల కేంద్రానికి చెందిన కందుకూరి భానుతేజ పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు. ఈయన టెన్త్ సూర్యాపేటలో, బీటెక్ ఐఐటీ భువనేశ్వర్‌లో చదివాడు. ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఫలితాల్లో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఫలితాల్లో ఏఈఈగా ఉద్యోగం సాధించాడు.

ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

సూర్యాపేటటౌన్ : పాలకీడు జెడ్పీహెచ్‌ఎస్ అసిస్టెంట్ తెలుగు టీచర్, సీపీఎస్ ఉద్యోగి ఎర్రగొర్ల గంగయ్య మృతి చెందారు. ఆదివారం ఆయన మృతదేహానికి సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో షేక్ యూసుఫ్, ధర్మరాజు, బాలకృష్ణ, శేఖర్, నాగరాజు, ప్రసాద్, రమేష్, అంజయ్య, ప్రభాకర్, ప్రదీప్, కృపానిధి ఉన్నారు.

ఐక్యతతోనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యం



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చుక్క రామనర్సయ్య

భానుపురి : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజనులంతా ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమని కళాకారుడు చుక్క రామ నర్సయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులర్పించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా లేకపోవడంతో బహుజనులకు రాజ్యాధికారం దూరమవుతుందని తెలిపారు. మన బతుకుల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. త్వరలో సూర్యాపేట ప్రాంతంపై నిప్పుల గన్న నేల సూర్యాపేట అనే గేయాన్ని చిత్రీకరించడం జరుగుతుందని, ఈ గేయాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మైఖేల్ పిడమర్తి శ్రీను, పిడమర్తి కళ్యాణ్, దేశగాని ఉదయ గౌడ్, గంట భిక్షపతి, నవీన్, మంద మహేష్, పందిరి ఆకాష్, పిడమర్తి శివ, శ్రీనివాస్, అఖిల్, నరేష్ పాల్గొన్నారు.

27న రేషన్ డీలర్ల బహిరంగ సభ

నూతనకల్ : రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కాసోజు శంకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీలర్లకు నెలకు రూ. 5వేల గౌరవ వేతనంతోపాటు క్వింటాకు రూ. 300లు కమీషన్ ఇవ్వాలని అన్నారు. ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులతోపాటు గోదాముల వద్ద వేబ్రిడ్జి కాంటా నిర్వహించి తరుగు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల కార్యదర్శి ఎండీ జహంగీర్, అశోక్, మారయ్య, మమత, మంజుల, సంజీవ, కృష్ణమూర్తి, వెంకన్న, బుచ్చిమల్లు తదితరులు పాల్గొన్నారు.

బస్ డిపో ఏర్పాటు చేయాలి



అభివాదం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని అఖిలపక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బస్ డిపో సాధన కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు కోసం అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా బస్ డిపో సాధన సమితి కన్వీనర్‌గా కడెం లింగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మూల రవీందర్‌రెడ్డి, వై.ధీన్‌దయాళ్, కందుకూరి సోమయ్య, ఉపేందర్, హన్మంతు, అనంతుల శ్రీనివాస్, లింగయ్య, ఎస్‌కె.పాషా, గంట భిక్షంరెడ్డి, తన్నీరు రాంప్రభు, పి.వెంకన్న, సోమయ్య, లింగయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.